# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 25 జూన్ , 2025 | పేజీలు : 06



వివరాలు మెయిన్‌లో

**ఇరాన్‌పై అమెరికా దాడిని ఖండించాలి - వామపక్షాలు**

# జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

## జయప్రదం చేయాలని కార్మిక సంఘాల పిలుపు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని జూలై 9 న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి,ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఐఎన్‌టియుసి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా వంద సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని అన్నారు. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో లేబర్ కోడ్ ల అమలు ఐదు సంవత్సరాలు ఆలస్యమైనా వాటిని ఇప్పుడు అమలు చేస్తూ పూర్తిగా కార్మిక హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయని వాటిని నల్గొండ జిల్లాలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కేవిఎస్ రెడ్డి ,సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన పాక లక్ష్మీనారాయణ,ఐఎన్టీయూసీ జిల్లా వార్కింగ్



ప్రెసిడెంట్ మైనుద్దీన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకిశాల వెంకన్న, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు బొంగురాల నరసింహా, వివిధ సంఘాల నాయకులు ఆర్ ఆచారి,సంబిరెడ్డి జలాలుద్దీన్ పాల్గొన్నారు.

## దేశంలో కార్మిక వ్యతిరేక పాలన: శ్రీనివాసరావు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** దేశంలో కార్మిక వ్యతిరేక పాలన కొనసాగుతుందని, మోడి కార్మిక వ్యతిరేక విధానాలపై జూలై 9న దేశవ్యాప్తంగా కోట్లాది మంది కార్మికులు రోడ్డెక్కి నిరసన తెలియజేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ మండల కార్మిక సంఘాల ముఖ్యుల సమావేశం ఎఐటియుసి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న, పెద్ద పరిశ్రమలో పనులను బంద్ ఏసి నిరసన తెలిపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెట్టి ప్రసాద్, నాయకులు జక్కుల శ్రీనివాస్, గొల్లగోపు వీరేశం, ముల్కలపల్లి రాము, జక్కుల రమణ పాల్గొన్నారు.







# రైతు భరోసా సంబరాలకు బస్సులు

## జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయంగా రూ.9వేల కోట్లను విడుదల చేసిన సందర్భంగా హైద్రాబాద్ సచివాలయం సమీపంలో రాజీవ్‌గాంధీ విగ్రహం ప్రాంగణంలో నిర్వహిస్తున్న రైతు భరోసా సంబురాలకు మిర్యాలగూడ నుంచి రైతులు బస్సుల్లో తరలివెళ్లారు. ఈ బస్సులకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రూ.2లక్షల రుణమాఫీని అమలు చేయడమే కాకుండా పెట్టుబడిసాయంగా రూ.9వేల కోట్లను అందించి రైతుల పక్షపాతిగా ప్రభుత్వం నిలిచిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక రైతువేదికలో రైతులతో నిర్వహించిన సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో ఆలయన పాల్గొని మాట్లాడారు. రైతుల సంక్షేమానికి అహర్నిషలు కృషి చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తలకొప్పుల సైదులు, కాకునూరి బసవయ్యగౌడ్, జంగిల లింగయ్యయాదవ్, జెట్టి వెంకటయ్య, పర్వతం ఎల్లయ్య, భిక్షపతి, కృష్ణ, రవి, సైదానాయక్, అధికారులు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థికీ పర్యావరణంపై అవగాహన

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** ప్రతి విద్యార్థి పర్యావరణపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌తో కలిసి నేషనల్ స్టూడెంట్ పర్యావరణ కాంపిటీషన్ (ఎన్ఎస్‌పిసి) 2025 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 1న నుండి విద్యార్థుల కోసం పర్యావరణ క్విజ్ పోటీకి నమోదు ప్రారంభం అవుతుందని, వాతావరణ మార్పుల పర్యావరణాల నుండి రక్షణకు విద్యార్థుల్లో పర్యావరణ నైపుణ్యాలు, జీవనశైలి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, జిల్లాలోని అన్ని విద్యా సంస్థల విద్యార్థులందరూ ఈ పోటీ ల్లో పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. అదే థీమ్ పై దేశ వ్యాప్తంగా ఎన్ఎస్‌పిసి పోటిని పర్యావరణ సంరక్షణ (పిఎస్‌జి) నిర్వహిస్తోందని, ఈ క్విజ్ పోటీకి జూలై 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంటుందని, ఈ పోటీకి కేంద్ర విద్యా పర్యావరణ మంత్రిశాఖల సహాయ సహకారం కూడా ఉంటుందని , ఫలితాలు ఆగస్టు 30న ప్రకటించబడతాయని, ఒకటో తరగతి నుండి పరిశోధన విద్యార్థులు వరకు ఐదు విభాగాల్లో పోటి నిర్వహించబడుతుందని తెలిపారు. ఇసివోఎంఐటిఆర్ఎఎం యాప్




ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో క్విజ్ ప్రశ్నలు ఉంటాయని, ఈ క్విజ్ పోటికి రిజిస్ట్రేషన్ ఫీజు లేదని, మొక్కలు నాటుతున్న మీరు సేవ చేస్తున్న సెల్ఫీ అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. అన్ని విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని, ఈ పోటీల్లో 5 విభాగాలుగా నిర్వహించబడుతుందని తెలిపారు. ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు, ఆరో తరగతి నుండి 8వ తరగతి వరకు, 8వ తరగతి నుండి 12వ తరగతి వరకు, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు, ఇతరులు సామా న్య పౌరులు కూడా పాల్గొన్నవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈవో అశోక్, జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్, సెక్టోరల్ అధికారి శ్రా వణ్, జనార్ధన్, రాంబాబు, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



## దాతల సహకారం అభినందనీయం

**ప్రజాపక్షం/కోదాడరూరల్:** ప్రభుత్వ బడుల బలోపేతానికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని కోదాడ ఆర్డీవో సూర్యానారాయణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కాపుగల్లు ఉన్నత పాఠశాలలో 2024/25 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన నలుగురు విద్యార్థులకు గ్రామనికి చెందిన మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంతో బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో సూర్యానారాయణ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకున్న ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెక్కు అందజేత



**ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్:** అర్హత కలిగిన ప్రతి ఒక్కరు బ్యాంకులు కల్పిస్తున్న ఇన్సూరెన్స్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా లీడ్ మేనేజర్ బాపూజీ అన్నారు. మంగళవారం సూర్యాపేట మండల రత్నాపురం గ్రామం పంచాయతీకి చెందిన నకిరేకంటి జానమ్మ 49 సంవత్సరాలు, ఈమె ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకంలో 436 రూపాయల ప్రీమియం కట్టింది. గత జనవరి నెలలో దురదృష్టవశాత్తు క్యాన్సర్‌తో చనిపోయింది. వారి కుటుంబానికి రెండు లక్షల రూపాయల చెక్‌ను నామిని నకిరేకంటి వెంకన్నకు అందజేశారు. యూబిఐ బ్యాంకు మేనేజర్ ప్రియాంక, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, విడ్స్ క్లస్టర్ కోఆర్డినేటర్ నాగరాజు, ప్రసన్న, వెంకటేష్, మాధవి పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** జిల్లా కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నల్లాన్ చక్రవర్తుల మురళీధరచార్యులు ఆధ్వర్యంలో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఉదయం ద్వార తోరణ ధ్వజకుంభ ఆరాధనలు, శార్దుల వాహన సేవ మహాపూర్ణహుతి, చక్రస్నానలు, వసంతోత్సవములు ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలతో పుష్పయాగం నిర్వహించారు. అనంతరం దేవతామూర్తులను ఊరేగించారు. దేవాలయ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులకు భరోసా



**ప్రజాపక్షం/గుండాల;** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులకు భరోసా లభిస్తుందని మోత్కుర్ మార్కెట్ కమిటి చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా కింద రూ. 9వేల కోట్ల విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ విప్,ఆలేరు ఎంఎల్ఏ బీర్ల అయిలయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ఆదేశానుసారం గుండాల మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు శ్రేణులతో కలిసి బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏలూరి రాంరెడ్డి, వెంకన్న, దశరథ, రవికుమార్, అయిలయ్య, పరుశరాములు, ఆంజనేయులు, రమేష్, సిరాజ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో రైతు సంబురాలు



**ప్రజాపక్షం/మునగాల:** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులకు పెట్టుబడి సహాయం కింద రైతులకు ఎకరానికి ఆరువేల చొప్పున అకౌంట్‌లో జమ అయిన సందర్భంగా మండల కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేసి, అనంతరం గణపవరం క్రాస్‌రోడ్డులో బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్‌రెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయంలోనే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాతంగి బసవయ్య, నల్లపాటి శ్రీనివాసరావు, కాసర్ల కోటేశ్వరరావు, కొమ్ము ఈదారావు, శెట్టి గిరి, గోపి, కాసర్ల వెంకట్, నగేశ్వరరావు, గోపి పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని నారాయణ, శ్రీ చైతన్య, అంబిటస్ పాఠశాలలు సీజ్ చేయాలి

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా బహుళ అంతస్థులలో పాఠశాలలు ఏర్పాటు చేసి కాసుల కోసం విద్యార్థుల జీవితాలతో చలగాటమాడుతూ తల్లి దండ్రుల రక్తం తాగుతున్న నారాయణ, శ్రీ చైతన్య, అంబిటస్ పాఠశాలలు సీజ్ చేయాలని కోరుతూ మునుగోడు నియోజకవర్గం బిఆర్ఎస్‌వీ అధ్యక్షులు నలపరాజు రమేష్ మంగళవారం స్కూల్ ఆఫ్ ఏడ్యూకేషన్ డైరెక్టర్ నవీన్ నీకోలస్ చాంబార్‌లో సిఎస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా రమేష్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా పాఠశాలలు నిర్వహిస్తున్నారని, పలు మార్లు జిల్లా,మండల విద్యాధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన స్పందించడం లేదని, నారాయణ, శ్రీ చైతన్య, అంబిటస్ పాఠశాలల అనుమతుల పై విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేసి పాఠశాలలకు ఒత్తాసు పలుకుతున్న విద్యాధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం లో కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వీ మునుగోడు నియోజకవర్గ కార్యదర్శి గుమ్మల ప్రవీణ్ కుమార్, నాయకులు నోముల సుకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## షూట్ పంపిణీ




**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని జమీలపేట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు దాతల సహకారంతో విద్యార్థిని, విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కాటేపల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రైవేటు పాఠశాలకు వెళ్లి అధిక ఫీజుల బారిన పడకుండా ఉండాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే ఉపాధ్యాయులు సమయపాలన పాటించి పేద విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సుభాష్ రెడ్డి, ఎంఈఓ సురేష్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయకుమార్, మాజీ సర్పంచ్ మాజీ ఉపసర్పంచ్ శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

## దాతల సహకారం వెలకట్టలేనిది

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని జప్తివీరప్పగూడెం పాఠశాల విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ ఛైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సహకారంతో ప్లేట్లు, వాటర్ బాటిల్, నోట్ పుస్తకాలు, జాతీయ నాయకుల చిత్రపటాలను బహూకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందించే దాతల సహకారం వెలకట్టలేనిదన్నారు. కస్తూరి ఫౌండేషన్ గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. దాతల సహకారంతో విద్యార్థులు మంచి భవిష్యత్తును రూపొందించుకోని వృద్ధిలోకి వచ్చి చదువుకున్న పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.దామోదర్‌రెడ్డి, పి.జగదీశ్వర్‌రెడ్డి, వి.మాధవి, టి.శ్రీనివాస్‌రెడ్డి, జలరాం, చంద్రకళ, సీతారాములు, రవికుమార్, రేణుక పాల్గొన్నారు.





## బాల్య వివాహాలతో అనర్థాలు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** బాల్య వివాహాలతో అనర్థాలు వస్తాయని మండల విద్యాధికారి ఆర్. నాగేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కస్తూర్బా పాఠశాలలో జరిగిన గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని ఆరోగ్యంతో ఉండాలంటే మంచి పౌష్టికాహారం, నాణ్యమైన పోషకాలు కలిగిన బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని అన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వరలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు విద్యా లక్ష్యాలతో పాటు, ఆరోగ్యంపై కూడా శ్రద్ధ చూపాలని అన్నారు. ఏదైనా ఆపద వచ్చినప్పుడు విద్యార్థినిలు 1098, 181, 100లకు ఫోన్ చేయాలని విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో సరళ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి, టీచర్లు కవిత, అనురాధ, స్వేత, పద్మప్రియ, అనూష, లక్ష్మణ్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తం



**ప్రజాపక్షం/చిట్యాల:** మాదక ద్రవ్యాల పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ జిల్లా చిట్యాల ఎస్ఐ ఆఫ్రీన్ నసీహా అన్నారు. జిల్లా ఎస్పి మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా నల్లగొండను మార్చేందుకు చేపట్టిన 'మిషన్ పరివర్తన్' కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల అనారోగ్య సమస్యలు, మానసిక, శారీరక సమస్యలు తలెత్తుతాయని, మరణించే ప్రమాదం కూడా ఉంటుందని అన్నారు. మాదక ద్రవ్యాలు కలిగి ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు గోగికార్ మాధవి అధ్యక్షత వహించగా ఎఎస్ఐ వెంకన్న, ఉపాధ్యాయులు చిలకరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. మంగళవారం హైద్రాబాద్‌లో పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్‌ను ఆయన కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ లాభాపేక్ష లేకుండా పనిచేయాల్సిన విద్యా సంస్థలు ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజు దోపిడితో జలగల్లా పీలుస్తున్నారని అన్నారు. తల్లిదండ్రుల బలహీనతలను ఆసరాగా చేసుకోని ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తున్నారని అన్నారు. పాఠశాలల్లోనే పెన్నులు, పెన్సిళ్లు, పుస్తకాలు, యూనిఫాంలు, షూస్,టైబెల్ట్‌లను నిబంధనలకు వ్యతిరేకంగా అమ్ముతూ పాఠశాలలను బిజినెస్ సెంటర్లుగా మార్చారని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడిని అరికట్టాలని కోరారు.



# పశుసంవర్ధక శాఖ మంత్రిని కలిసిన గోపాల మిత్రలు

**ప్రజాపక్షం/దేవరకొండ:** హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి ముదిరాజ్‌ను తెలంగాణ రాష్ట్ర గోపాల మిత్రల సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా మంత్రిగా నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గోపాల మిత్రల సమస్యల గురించి మంత్రితో సమస్యల గురించి ఆ సంఘం ప్రతినిధులు చర్చించడం జరిగింది. గోపాల మిత్రల ప్రధాన సమస్యలైన గత తొమ్మిది నెలల వేతన బకాయిలు వెంటనే విడుదల చేయించవలసిందిగా మంత్రిని కోరారు. రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ద్వారా నియమితులైన గోపాల మిత్రలు రైతు ఇంటి ముంగిట పశువులకు కృత్రిమ గర్భధారణ కార్యక్రమంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్ర అగ్రగామిగా ఉంచడంలో కృషి చేయడం జరిగిందని, పశుసంవర్ధక శాఖలో క్షేత్ర స్థాయి ఉద్యోగుల కొరత ఉన్నందున శాఖ చేపట్టే జీవాలకు నట్టల నివారణ మందుల పంపిణి, పశుగణన, పశు ప్రథమ చికిత్సలు, బీమా పథకం అమలు చేయుట, రైతులకు పశుగ్రాసాలు పెంపకం పట్ల అవగాహన కల్పించుట, పాడి రైతులను విజయడైరీకి పాలు పోసే విధంగా చర్యలు చేపట్టడం, పశుగర్భాకోశ వ్యాధి నివారణ చికిత్స శిభిరాలు నిర్వహించడం, నాణ్యమైన పశు జాతిని పెంపొందించడం, దూడల మరణాలు తగ్గించుటకు అవగాహన చర్యలు చేపట్టడం, రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించుట, జీవాలలో మరియు పెద్ద పశువుల్లో టీకాల కార్యక్రమం, విజయ డైరీ పట్ల ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించడం పశు సంవర్ధక శాఖ ద్వారా చేపట్టే అన్ని కార్యక్రమాలు చిట్టచివరి గ్రామాల్లో ఉన్న ప్రతి రైతుకు అందజేయడంలో గోపాల మిత్రలు ఎన్నో కృషి చేస్తున్నారని అరకొర జీతాలతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ సేవలను అందిస్తున్నామని తెలిపారు. గత 25 సంవత్సరాల గోపాల మిత్రల అనుభవాన్ని మరియు వయస్సును దృష్టిలో ఉంచుకొని పశుసంవర్ధకశాఖలో శాశ్వత ఉద్యోగులుగా నియమించాలని, ప్రతి నెల జీతాలు విడుదల అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, 10లక్షల ఆరోగ్య, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఐదు లక్షల రిటైర్మెంట్ ఫండ్ చెల్లించాలని మంత్రి దృష్టికి సమస్యలను తీసుకువెళ్ళినట్లు గోపాల మిత్రల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారబోయిన రవీందర్‌ముదిరాజ్ తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రి వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, మహేష్‌గౌడ్, తిరుమల రాజేశం,నాగయ్య, దశరద్, వెంకటేష్, అశోక్, గోపాల్, నిరంజన్, రవి, మాషప్ప, వెంకట్, సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## సిఎం రిలీఫ్ ఫండ్ అందజేత

ప్రజాపక్షం/చౌటుప్పల్ : ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రానికి చెందిన పొట్ట గంగయ్య వైద్య ఆరోగ్య ఖర్చుల నిమిత్తం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైనా రూ.54 వేలు సిఎం సహాయ నిధి చెక్కును మంగళవారం కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్ చేతుల మీదుగా లబ్దిదారుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ ఉపాధ్యక్షులు మాధని గోపాల్ పాల్గొన్నారు.

## విజయశాంతిని కలిసిన సురేష్

**ప్రజాపక్షం/బీబీనగర్ :** కాంగ్రెస్ పార్టీ శాసనమండలి సభ్యురాలు శ్రీమతి విజయశాంతి జన్మదినం సందర్భంగా హైదరాబాద్ ఆమె నివాసంలో టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దేవరాయ సురేష్ ఆమె జన్మదినం సందర్భంగా శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రతి ఒక్కరూ సహకారం అందించాలి



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన వనరులు అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామ పోలీసు అధికారి పందిరి శ్రీనివాసు అన్నారు. మంగళవారం మండలం పరిధిలోని ఔరవాణి గ్రామంలో నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం నార్కట్‌పల్లి ఎస్ఐ క్రాంతి కుమార్ సమక్షంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సమకూర్చిన రాత పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ చదువు అనేది విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన ఆయుధం అన్నారు. ఇ లాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో కొత్త ఉత్సా హం నింపుతాయని పేర్కొన్నారు. ఆసరా సంస్థ చేస్తు న్న సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. ప్రభుత్వ రంగ విద్యను బలోపేతం చేయడంలో ప్రజల సహకారం తప్పనిసరి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు హరికృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు , విద్యార్థులు న్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/వలిగొండ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కార్యక్రమం ద్వారా గత తొమ్మిది రోజులుగా రైతుల ఖాతాలలో రూ.90,000 కోట్లు రైతులకు నేరుగా జమ చేసినందుకు గాను కృతజ్ఞతలు తెలియజేస్తూ స్థానిక శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పుస్తకాల పంపిణీ

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** నల్లగొండ జిల్లా మాజీ గ్రంథాలయం ఛైర్మన్, నార్కట్‌పల్లి మండల మాజీ ఎంపిపి రేగట్టే మల్లిఖార్జున్ రెడ్డి శోభ దంపతుల కుమారుడు రేగట్టే దినేష్ రెడ్డి పుట్టినరోజును పునస్కరించుకుని స్థానిక నేతలు పుల్లంల ముత్తయ్య, ప్రజ్ఞాపురం రామకృష్ణ లు మనం స్వచ్ఛంధ సంస్థలో 299 రోజున బిక్షాటన చేసే వారికి నిరుపేదలకు, నిస్సహాయులకు ,బాటసారులకు 150 మందికి అన్నదానం చేశారు. అంతేకాకుండా పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పండ్లను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపురం రామకృష్ణ, పుల్లెంల ముత్తయ్య, చిట్యాల రవిచంద్ర, వడ్డేపల్లి నాగరాజు, బెల్లి సందీప్, రేగట్టే సంతోష్ రెడ్డి, భాషపాక మల్లేష్, మనోహర్ , పోలె రాజు తదితరులు పాల్గొన్నారు.

## యువ జర్నలిస్టు దత్తు రెడ్డికి సంతాపం

**ప్రజా పక్షం/నల్లగొండ:** జర్నలిస్ట్ దత్తు రెడ్డి గుండెపోటుతో మృతి చెందడం అత్యంత బాధాకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి ,ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా గత పది సంవత్సరాలు పని చేసిన సమయంలో చాలా సందర్భాల్లో తమ పార్టీ చేసే పోరాటాలను ఆయనతో చర్చించడం జరిగిందన్నారు. యువ జర్నలిస్ట్‌గా జిల్లాలో చాలా అద్భుతమైన వార్తలను రాసారని ఆయన గుర్తు చేశారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న దత్తు రెడ్డి, చిన్న వయస్సులోనే గుండె పోటుకు గురై ప్రాణాలు కోల్పోవటం విషాదకరమని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలో అనేక సమస్యల మీద ఫ్లోరైడ్, ఫార్మా కంపెనీల వలన కలిగే ఇబ్బందుల మీద ప్రజలను చైతన్య పరుస్తూ వార్తలను రాసేవారు అలాంటి వ్యక్తి చనిపోవడం చాలా బాధాకరం అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంఈవో బాలునాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని రుద్రారం ప్రాథమిక పాఠశాలను పది మంది విద్యార్థులతో లకిసి ప్రారంభించామన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఈ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం సున్నా ఉన్నప్పటికీ ఒక ఉపాధ్యాయుడిని నియమించామని, మధ్యాహ్న భోజన ఏజెన్సీని నియమించామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించి పాఠశాల బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వేణుధర్, సీఆర్పీ నర్సయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని ఒకరు ఆత్మహత్య



**ప్రజాపక్షం/చండూరు:** వ్యక్తి ఉరివేసుకొని చనిపోయిన సంఘటన సోమవారం చండూరు పట్టణంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చండూరు మున్సిపల్ పట్టణం సర్ధార్ కాలనీకి చెందిన అన్నపురెడ్డి మహేష్ (వయస్సు30) అను వ్యక్తి గత కొద్ది కాలం నుండి మద్యానికి బానిసై తనకు తెలిసిన స్నేహితుల నుండి చేతి బదులుగా డబ్బులు తీసుకోడం, తిరిగి వారికి చెల్లించకపోవడం తో మానసికంగా బాధపడుతూ సోమవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యయత్నం చేసుకున్నాడు. కొనఊపిరితో ఉన్న మహేష్‌ను హైద్రాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మరణించారు. మృతుడి తండ్రి అన్నపురెడ్డి నర్సింహ్మా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనదని ఎస్ఐ వెంకన్న తెలిపారు.

## ఫలితాలు ఆధారత విద్యపై అధ్యాపకులకు శిక్షణ

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్వాలిటీ అక్రిడేషన్ సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ టి రవిందర్ రెడ్డి సారథ్యంలో మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయ ఆధ్యాపకులకు ఫలితాలు ఆధారిత విద్య మూల్యాంకన మెలుకువలు పై శిక్షణ కార్యక్రమం చేపట్టారు. మంగళవారం యూనివర్సిటీలోని సెమినార్ హాలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో సులభ తరమైన మూల్యాంకనం కొరకు అనేక మ్యాట్రిక్ వినియోగం సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య ఖాజా ఆల్తాఫ్ హుస్సేన్, ఆచార్య కొప్పుల అంజిరెడ్డి,డా జయంతి, ప్రిన్సిపాల్ డా, కె ప్రేమ్‌సాగర్, అరునప్రియ, సుధారాణి,రమణారెడ్డి, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.





## తులసి మొక్కల పంపిణీ

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : భారతీయ జనతా మహిళా మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మోగి రెడ్డి శ్రావణి ఆధ్వర్యంలో భువనగిరి శ్రీ సీతారామ లక్ష్మణ భక్తాంజనేయ దేవస్థానం, సంతోషిమాత దేవాలయం వద్ద డాక్టర్ శ్యామా ప్రకాష్ ముఖర్జీ బలిదాన్ దివాస్‌లో భాగంగా తులసి మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పర్యవరణ రక్షణ జిల్లా కన్వీనర్ పట్నం కపిల్, బొక్క జ్యోతి, నాగమణి, శ్రీదేవి, తాడూరి పోచమ్మ లక్ష్మమ్మ, ఉడుత భాస్కర్, ఆకుతోట రామ కృష్ణ, మంగు నరసింహారావు, కొలిచెలిమ మల్లికార్జున్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 27న హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం/చౌటుప్పల్** : ఈ నెల 27న ఉదయం 10 గంటలకు చౌటుప్పల్ మండలం పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయ హుండీ సొమ్ములను దేవాదయ ధర్మాధాయ శాఖ అధికారుల సమక్షంలో హుండీలను విప్పి అమ్మ వారికి కానుకల రూపంలో భక్తులు సమర్పించిన సొమ్మును లెక్కించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ఆసక్తి గల భక్తులు పాల్గొనాలని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్.మోహన్ బాబు, చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి కోరారు.

## ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/డిండి;** డిండి యువత చేయూత అనే నినాదంతో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల, మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విధంగా సహకరించాల్సిన ధృఢ సంకల్పంతో ఈ 19 మంది సభ్యులతో గ్రూప్ ఏర్పడడం జరిగింది. అందులో భాగంగా కంపెనీ చిట్టెమ్మ మరణించడంతో రూ. 10వేలను మంగళవారం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో సభ్యులు పున్న దినేష్, శ్రీనివాస్‌గౌడ్, ఏటి కృష్ణ, శ్రీశైలం, రాకేష్, ఖయ్యుమ్, వేణుగోపాల్, మధు, గౌస్, శేఖర్, శ్రీను, నరేష్, రంగయ్య, ఆంజనేయులు, శైలేష్, శ్రీపతిరావు, రమేష్, సత్యం తదితరులు ఉన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతిజ్ఞ

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** మాదక ద్రవ్యాల అవగాహన వారోత్సవాలలో భాగంగా మంగళవారం మండలంలోని మోడల్ స్కూల్ నందు మాదకద్రవ్యాల స్లొగన్స్ కాంపిటేషన్ గుడిపల్లి పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా మాదకద్రవ్యాల నిర్మూలనకై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం వద్దిపట్ల గ్రామంలో సైబర్ నేరాలు మల్టీ లెవెల్ మార్కెటింగ్ నేరాలు , అధిక వడ్డీ ఆశ చూపి చేసే ఆర్థిక నేరాల గురించి స్థానిక ప్రజలతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.అంతేకాకుండా వివిధ మోసపూరిత నేరాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. కొండమల్లేపల్లి ఇన్చార్జి సిఐ రాజు, గుడిపల్లి ఎస్సై డి.నరసింహులు తదితరులు ఉన్నారు.



# సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : భూధాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పతాక పథకంగా అమలు చేస్తున్న రైతు భరోసా కార్యక్రమం ద్వారా గత తొమ్మిది రోజుల్లోనే రూ.9,000 కోట్లకు పైగా నిధులు రైతులకు నేరుగా జమ చేసినందుకు కృతజ్ఞతలకు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ చిత్రపటానికి మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ కమిటీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, భారత్ లవకుమార్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్, ఉపాధ్యక్షులు కాసులు అంజయ్య గౌడ్, కొట్టం కరుణాకర్ రెడ్డి, బండారు ప్రకాష్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి గునిగంటి వెంకటేశం, మండల యువజన ప్రధాన కార్యదర్శి కుక్క కుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పొందాలి



**ప్రజాపక్షం/మునుగోడు:** మహిళా సంఘాల కోసం ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డిఆర్‌డిఓ పిడి శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల సమాఖ్య కార్యాలయం లో మండలంలోని గ్రామ సంఘాలకు (సంఘబంధం) నూతన పాలకవర్గం సభ్యులు అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై. నూతనంగా ఏర్పడిన కార్యవర్గానికి పలు సూచనలు చేశారు.ప్రతి చిన్న సంఘాలు, గ్రామ సంఘాలు ప్రతి నెల మీటింగు నిర్వహించుకోని పొదుపు,అప్పులు సక్రమంగా సరిచూసుకొని ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేసుకోవాలని సూచించారు. గ్రామలలో జరుగుతున్న పారిశుద్ధ్య మరియు SERP ద్వారా అందిస్తున్న పెసెన్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం మోహన్ రెడ్డి, ఇంచార్జ్ ఎంపీడీవో బాస్కర్ , ఏపిఎం దాసరి మైసేశ్వరరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి పంతంగి రాధ, బోయపర్తి యాదమ్మ, శ్రీనివాసులు, అంజయ్య, శంకరయ్య, మల్లేశ్వరి, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ అన్నారు. మంగళవారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న పార్టీ నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ముగిశాయి. ఈసందర్భంగా ఆయన మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డితో కలిసి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యకర్తలు ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో వీరపల్లి వెంకటేశ్వర్లు, డబ్బికార్ మల్లేష్, రవినాయక్, గౌతంరెడ్డి, పాండు, శశిధర్‌రెడ్డి, వినోద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/చౌటుప్పల్** : ఆపదలో ఉన్న నిరుపేద కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ రాజీవ్ స్మారక ఫౌండషన్ అండగా నిలుస్తుందని ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎం.డి ఖయ్యుం అన్నారు. చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పోలోజు శంకరాచారి కుటుంబానికి రాజీవ్ స్మారక ట్రస్ట్ చైర్మన్ డా॥ రావుల మాధవ రెడ్డి సహకారంతో సోమవారం ట్రస్ట్ ఉపాధ్యక్షులు జింద్రు అంజిరెడ్డి చేతుల మీదుగా రూ.15 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. మండలంలోని ఎనగంటి తండాకు చెందిన పానుగోతు దూద కుటుంబానికి రూ.10 వేలను, అదేగ్రామానికి చెందిన కరంటోతు బిక్ష కుటుంబానికి రూ.10 వేలను ఆర్థిక సహాయంగా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఖయ్యుం చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యుం, నల్ల నర్సింహా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు ఢిల్లీ శేఖర్ రెడ్డి, రాజు నాయక్, మాజీ సర్పంచ్ కోర్పురి సైదులు, ఉప సర్పంచ్ బండమిది యాదయ్య, నాయకులు గ్రామస్తులు కంచర్ల జంగయ్య, నిమ్మల నాగరాజు, పోలోజు భిక్షమాచారి, తాటి అమర్, నీలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## చట్టాలపై విద్యార్థినులకు అవగాహన

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలోని విద్యార్థినిలకు మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా చట్టాలపై సీడీపీవో మమత అవగాహన కల్పించారు. పోక్సో చట్టం, బాలికల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండని బాలికలు బాల్య వివాహాలు చేయడం చట్టరిత్యా నేరమని, బాల్య వివాహాల వల్ల బాలికలకు జరిగే అనర్థాలను వివరించారు. బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతను అలవరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎస్. రాధిక, డాక్టర్ హేమాంజలి, జిల్లాల బాలల పరిరక్షణ విభాగం సభ్యురాలు రమణి, ఎడ్యుకేటర్ స్రవంతి, ప్రిన్సిపాల్ సరిత, ఆశ్రిత, కవిత, ప్రేమలత, అంజలీదేవి, మణెమ్మ, రమణ, ఆదిలక్ష్మీ , కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి కార్పొరేషన్ నిధులు మంజూరు

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చెరువుతో మండలంలోని పలు గ్రామాలకు ఎస్సీ జనాభా ప్రాతిపదికన భువనగిరి మండలానికి రెండు కోట్ల 57 లక్షల నిధులు మంజూరు అయినట్లు భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి నిధులు మండలంలోని 22 గ్రామాలకు లబ్ధి జరగనుంది. పలు గ్రామాలలో ఎస్సీ జనాభా ప్రాతిపదికన ఇట్టి నిధులను మంజూరు చేయడం జరిగింది. ఇట్టి నిధులతో ఆయా ప్రాంతాలలో ఉన్నటువంటి సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించుకోవచ్చని భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం ఒక ప్రకటనలో తెలిపారు. నిధులు మంజూరుకు కృషిచేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 8వ వార్డులో చెత్త తొలగింపు



**ప్రజాపక్షం/భువనగిరి** : భువనగిరి పట్టణంలో 8వార్డులో మాజీ కౌన్సిలర్ పంగ రెక్క స్వామి మున్సిపల్ సిబ్బంది చెత్త చెదారం తీపిస్తూ మట్టి పోయిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది ఇస్లామిక్ క్యాలెండర్‌లో మొదటి నెల అయిన మొహర్రం నెలలో వస్తుంది. షియా ముస్లింలు ఈ పండుగను దైవ ప్రవక్త ముహమ్మద్ మనవళ్ళు హసన్ మరియు హుస్సేన్‌ల త్యాగాలను స్మరించుకుంటూ జరుపుకుంటారు. ఈ పండుగలో పీర్లను ఊరేగించడం, నిప్పుల గుండం తొక్కడం వంటి కార్యక్రమాలు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో ఇట్టబోయిన సబితా గోపాల్, ఇట్టబోయిన కృష్ణ, మహమ్మద్ రిజ్వాన్ ఆశీఫ్, కూర శివ, కూర శ్రీధర్, మున్ని బాలమణి, పోషాలు, అనిత, రాజు, మున్సిపల్ సిబ్బంది, జవాన్ సానిటరీ ఇన్స్పెక్టర్ రజత, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు పరామర్శ

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండలంలోని జానకీపురం గ్రామంలో మాజీ వార్డు మెంబర్ మొర్రి అశోక్ తండ్రి మొర్రి మల్లయ్య ఇటీవల మరణించారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మంగమ్మగూడెం గ్రామానికి చెందిన గోలి యాదిరెడ్డి ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నారాయణ విద్యాసంస్థలను మూసేయాలి

- నారాయణ విద్యాసంస్థ ఎదుట ఎఐఎస్ఎఫ్ ఆందోళన
- స్టేషనరీ రూం సీజ్ చేసిన ఎంఇఓ
- ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కె పహీంఖాన్



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న నారాయణ విద్యాసంస్థలను మూసేయాలని, నిబంధనలకు విర్ధుదంగా స్టేషనరీని అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కే పహీం ఖాన్ అన్నారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నారాయణ పాఠశాల ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అక్రమాలపై ఫోన్‌లో జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేయగా అక్కడి చేరుకున్న డిఇఓ వెంకటేశ్వరాచారి పాఠశాలలో విక్రయానికి సిద్దంగా ఉంచిన యూనిఫాం, బుక్స్, ఇతర స్టేషనరీ ఉంచిన గదికి తాళం వేసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా పహీంఖాన్ మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టాన్ని తుంగలో తొక్కి అధిక ఫీజులు గుంజుతూ విద్యార్ధుల తల్లిదండ్రులను ప్రైవేటు కార్పోరేట్ విద్యా సంస్థలు నిలువుగా దోచుకుంటున్నాయన్నారు. విద్యార్ధులను వసూళ్లు చేసే ఫీజుల వివరాలు ప్రదర్శించాలని, విద్యాహక్కు



చట్టం ప్రకారం, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, వికాలంగులైన పేదలకు 25 శాతం సీట్లు కేటాయించాలని, పేద వర్గాల వారికి ఫీజు రాయితీ ఇవ్వాలని, జీనెం 42/2010 చట్టం ప్రకారం డొనేషన్లు, క్యాప్టేషన్ ఫీజులు వసూళ్లు చేయరాదని, ఆట స్థలాలు తప్పని సరిగా ఉండాలని అన్నారు. జిల్లాలో కార్పోరేట్ విద్యాసంస్థలు ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నప్పటికీ విద్యాశాఖాధికారుల తమకు ఏమీ పట్టనట్లుగా వ్యహరిస్తున్నారని మండిపడ్డారు. విద్యాశాఖ కన్నుసన్నల్లోనే ఇంతా జరుగుతుందని మండిపడ్డారు. ఇప్పటికైనా అధిక ఫీజులు వసూళ్లు చేస్తూ, అక్రమ విక్రయాలు సాగిస్తున్న కార్పోరేట్ విద్యా సంస్థలపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, అలాంటి పాఠశాలలను తక్షణమే సీజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వర్క అజిత్, జిల్లా ఉపాధ్యక్షులు గుండాల సృజన, ఇనపల్లి పవన్‌సాయి, నాయకులు అక్కినాపల్లి నాగేంద్రబాబు, వినయ్, వంశీ, మహేష్, కళ్యాణ్, ప్రదీప్ పాల్గొన్నారు.

# అనుమతి లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి

-ఏఐఎస్ఎఫ్ ఆందోళనతో దిగి వచ్చిన అధికారులు
-నారాయణ విద్యాసంస్థల బుక్స్, యూనిఫామ్ గోడౌన్స్ సీజ్







**ప్రజాపక్షం/సత్తుపల్లి:** విద్యను వ్యాపారంగా మార్చి ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో రెండు రోజులుగా నారాయణ విద్యాసంస్థల అధిక ఫీజులు తగ్గించాలని ఆందోళన నిర్వహించగా, అధికారులు దిగివచ్చి నారాయణ విద్యాసంస్థలపై సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి నక్క రాజేశ్వరరావు ఆధ్వర్యంలో గోడౌన్స్ ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు పేరుతో వసూలు దందా కొనసాగిస్తున్నారన్నారు. విద్యను అంగడి సరుకుగా మార్చేసి అడ్మిషన్ తీసుకోవాలంటే డొనేషన్లు, బుక్స్‌కు సపరేటు, యూనిఫామ్ కు సపరేట్ అని, ఐఐటి ఫౌండేషన్ కు వేరే ఫీజు అని, ఇలా రకరకాల కోర్సులు బ్రోచర్స్ తో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారని, అయినా ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తుందే తప్ప, ఫీజులు నియంత్రించడంలో వైఫల్యం చెందిందన్నారు. పేద విద్యార్థి తల్లిదండ్రులను ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఆసరాగా చేసుకొని కాసులు వసూలుకు పాల్పడుతున్న విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి అక్రమా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజులు వివరాలను నోటీసు బోర్డులో ఉంచాలని, విద్య హక్కు చట్టం ప్రకారం విద్యకు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ ,వికలాంగులు పేదల వర్గాల విద్యార్థులకు 25% పీజి రాయితీ ఇవ్వాలని, ఇది ఏ కోశానా అమలు జరగడం లేదన్నారు. జీవో నెంబర్ 42, 2010 ప్రకారం డొనేషన్లు, క్యాప్టేషన్ ఫీజులు వసూలు చేయరాదని, ఆట స్థలం తప్పనిసరిగా మున్సిపాలిటీ పరిధిలో 1000 చదరపు మీటర్లు ఉండాలన్న నిబంధనలు ఉన్నా, ఆ నిబంధన తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ మాత్రం నిమ్మకు నిరత్తినట్టుగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నారాయణ విద్యాసంస్థలు ఒక ఇల్లును తీసుకొని అందులో బుక్స్ యూనిఫామ్ స్పోర్ట్స్, డ్రెస్సులు, షూస్ ఇంకా కొన్ని రకాల వస్తువులను గోడౌన్స్ లో పెట్టి లక్షల రూపాయల దందాను నడుపుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులకు మాత్రం అంటి అంటనట్టుగా వ్యవహరించడం చాలా బాధాకరం అన్నారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై దాడులు నిర్వహించి పర్మిషన్ లేనటువంటి విద్యాసంస్థలను తక్షణమే సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థిఫెడరేషన్ ఖమ్మం జిల్లా సమితి తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు శివ నాయక్, వంశీ, మనోజు, ఏఐఎస్ఎఫ్ సత్తుపల్లి పట్టణ నాయకులు అన్నవరపు ఉపేంద్ర, రామకృష్ణ, దేవేందర్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# 'మెప్మా'లో వంద రోజుల కార్యాచరణపై కమిషనర్ సమీక్ష

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో కమీషనర్ నరసింహ మెప్మా సిబ్బంది, ఆయా వార్డుల్లోని రీసోర్స్ పర్సన్స్ తో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ ఋణాలకు సంబంధించి పట్టణంలో 62 స్వయం సహాయక సంఘాలకు రూ.10 కోట్ల 56 లక్షలు లక్ష్యం విధించగా, 24 స్వయం సహాయక సంఘలకు రూ.3 కోట్ల, 86 లక్షలను మంజూరు చేయటం జరిగినట్లు తెలిపారు. అదే విధంగా కొత్త సంఘాల ఏర్పాటు, వీధి వ్యాపారుల సంఘాల ఏర్పాటు, బ్యాంక్ రుణాలు ఇప్పించుట, స్వయం సహాయక సంఘాల సభ్యులకు తడి,పొడి చెత్త వేరుచేసే ప్రక్రియపై 6 వార్డులలో అవగాహన



కల్పించారు. ఈ సమీక్ష సమావేశంలో మెప్మా విభాగపు సి. ఓ. లు, 23 వార్డుల రిసోర్సు పర్సన్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులు వద్దు..ఆదివాసీల అభివృద్ధే ముద్దు



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మావోయిస్టులు వద్దు...ఆదివాసీల అభివృద్దే ముద్దు అని ఆదివాసీ గుడాలకు ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే సమాచారం అందించి తగిన పారితోషికం పొందవచ్చునని టేందవచ్చునని సిఐ సురేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం ఆదివాసీ గ్రామాలు రాఘవాపురం గుత్తికోయ గుంపు, సుద్దరేవులలో క్యాసో నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో చత్తీష్ఘడ్ రాష్ట్రంలో వరుస ఎన్కౌంటర్లు, అరెస్టులతో తీవ్రంగా నష్టపోయిన మావోయిస్టు సాయుధ దళాలు తెలంగాణ ప్రాంతంలోకి వచ్చి ఆదివాసీ నివాస ప్రాంతాలను ఆధారంగా చేసుకుని సంచరిస్తున్నట్లు నమ్మకమైన గట్టి ఆధారాలు లభిస్తున్నాయని, కావున మావోయిస్టు దళ సభ్యులు లేదా అనుమానితులు అపరిచిత వ్యక్తులు ఎవరైనా మీ ఆదివాసీ గుంపుల దగ్గరలో సంచరించినట్లయితే వెంటనే 100 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చి తగిన పారితోషకం పొందండి, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఆళ్లపల్లి ఎస్ఐ ఎం సోమేశ్వర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యం

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు మానె రామకృష్ణ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఏ ముఖం పెట్టుకుని విజయోత్సవాలు చేసిందని విమర్శించారు. స్థానికసంస్థల ఎన్నికల కోసం జిమ్ముకులు చేస్తున్నారని విమర్శించారు. మాయమాటలో ప్రజలను, రైతులను మోసం చేసేందుకు కొత్తఎత్తుగడ వేశారన్నారు. గత ముఖ్యమంత్రి కేసిఆర్ 11 సార్లు రైతుబంధు పథకాన్ని రూ.80 వేల కోట్లు ఇచ్చారని చెప్పారు. కరోనా సమయంలో కూడా ఎంఎల్‌ఏల జీతాలు సైతం ప్రక్కకు పెట్టి ప్రజల శ్రేయస్సు కోసం, రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం రైతు బంధు వేశారని చెప్పారు. రైతులకు బేడీలు వేసినందుకా, సన్నాలకు బోనస్ ఎగనామం పెట్టినందుకా, గత రెండు సార్లు రైతు బరోసా ఎగనామం పెట్టినందుకా, రైతుకు రూ.15000 ఇస్తామని,రూ.12000 ఇచ్చినందుకా, రైతుబీమా పథకాన్ని పూర్తిగా ఎత్తివేసినందుకా కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవ సంబురాలు చేసుకునేదిని విమర్శించారు. సిఎం రేవంత్ రెడ్డి రైతులకు తక్షణమే క్షమాపణలు చెప్పాలని మానె డిమాండ్ చేశారు.

# ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** తెలంగాణ ఓపెన్ స్కూల్ సోసైటీ ఆధ్వర్యంలో నూతనంగా నేలకొండపల్లి మండల కేంద్రం లో ఏర్పాటు చేస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతి రావు పేర్కొన్నారు. మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక, ఆర్థిక, కుటుంబ పరిస్థితుల కారణంగా రెగ్యులర్ గా పాఠశాలలో చేరని వారికీ, చేరి మధ్యలో మానేసిన వారికి చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ తమ యెక్క విద్యార్హతల పెంచుకునేందుకు పదో తరగతి లో ప్రవేశం పొందుటకు అవకాశం కల్పించిందని అన్నారు. తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండల కేంద్రంలో ఓపెన్ స్కూల్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక ఉన్నత పాఠశాల లో కేంద్రం ను ప్రారంభించినట్లు తెలిపారు. 31 0825 . నాటికి 14 సంవత్సరాలు వయుస్సు నిండిన వారు ఓపెన్ స్కూల్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశం ను వినియోగించుకోవాలని సూచించారు. అడ్మిషన్ జనరల్ వారికి రూ.1550, ఇతరలకు రూ.1150 లు చెల్లించాలని సూచించారు. వచ్చే నెల 12 నుంచి ఆగస్టు 12 వరకు అవకాశం ఉందని తెలిపారు.

# ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన అర్షియా



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (రాజీవ్ గాంధీ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం) ప్రకటించిన ట్రిపుల్ ఐటీ ఫలితాలలో స్థానిక విశ్వశాంతి విద్యాలయం విద్యార్థిని ఎండి. అర్షియా సీట్ సాధించింది. ఈ సందర్భంగా సోమవారం విశ్వశాంతి విద్యాలయం యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలసి అర్షియాతో పాటు ఆమె తల్లి రాబియాను శాలువా, పుష్పగుచ్చంతో సత్కరించారు. అర్షియా మాట్లాడుతూ ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో తాను 569 మార్కులు సాధించినట్లు తెలిపారు. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు గత మూడు సంవత్సరాలుగా వరుసగా ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించడం ద్వారా హ్యాట్రిక్ చేశారని పేర్కొన్నారు

# ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయం దండుగ కాదు పండుగ



**ప్రజాపక్షం/ బోనకల్ :** తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయం దండుగ కాదు పండుగ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు అన్నారు. రైతు భరోసా విజయోత్సవ సంబరాల్లో భాగంగా మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం బాణసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం 18 నెలల్లో రైతు రుణమాఫీ, రైతు భరోసా, బోనస్ అందించిన ఏకైక ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, సుబ్బారావు, పాసంగలపాటి కోటేశ్వరరావు, ఆదిలక్ష్మి , శ్రీను, పుల్లయ్య, ఆంతోటి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ పాల్గొన్నారు.

